మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యం

- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు
- సీసీ, బీటీ రోడ్లుప్రారంభం

14వ వార్డులో బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్షెట్టిపేట, జూలై 20 : మున్సిపాలిటీలను అన్ని రంగాల్లో అభివృద్ధే చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు అన్నారు. లక్షెట్టిపేట పట్టణంలో ఇటీవల నూతనంగా టీయూఎఫ్‌ఐడీసీ నిధులు రూ.1.70 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్లు, సీసీ రోడ్లను గురువారం నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షెట్టిపేట మున్సిపాలిటీ రోజురోజుకీ ప్రగతి పథంలో దూసుకుపోతున్నదని తెలిపారు. అన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. గతేడాది మున్సిపాలిటీ పన్ను వసూలులో రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. అభివృద్ధిలో కూడా మొదటి మూడు స్థానాల్లో ఉంచడమే లక్ష్యంగా పెట్టుకుని పాలకులు నాయకులు అధికారులు పని చేయాలన్నారు. అందుకు అనుగుణంగా సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా నిధులు కూడా మంజూరు చేస్తున్నారని, వాటితో ఇప్పటి వరకు మున్సిపాలిటీలో దాదాపుగా 60 శాతానికి పైగా రోడ్ల నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని తెలిపారు. మిగిలిన పనులకు కూడా నిధు లు మంజూర య్యాయని ఇందుకు సంబంధించి ప్రొసిడింగ్ కూడా సిద్ధంగా ఉందన్నారు. వాతావరణం అనుకూలత మేరకు పనులు మొదలు పెట్టి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని పాలకులకు, అధికారులకు సూచించారు. అనంతరం మున్సిపాలిటీలోని 5, 6, 12, 13, 14 వార్డుల్లో నిర్మించిన బీటీ రోడ్లతో పాటు సీసీ రోడ్లను కొబ్బరికాయ కొట్టి, శిలాఫలకాలను ఆవిష్కరించి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, మెట్టు కల్యాణి రాజు, సురేశ్ నాయక్, సాయిని సుధాకర్, కో ఆప్షన్ సభ్యులు నూనె ప్రవీణ్, వెంకటస్వామి గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ శ్రీహరి, పీఆర్ ఏఈ శృతి, నాయకులు శాంతికుమార్, సత్తయ్య, దొంత నర్సయ్య, అశోక్, కాంతయ్య, సతీశ్‌గౌడ్, నాయకులు కార్యకర్తలు, కాలనీల వాసులు పాల్గొన్నారు.

నస్పూర్ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్
- వరదల దృష్ట్యా ముందస్తు చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్

సీసీసీ నస్పూర్, జూలై 20: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నస్పూర్ పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ సూచించారు. ఇటీవల ఎడతెరపి లేని వర్షం దృష్ట్యా గోదావరి నది నిండుగా ప్రవహిస్తున్నది. సమీప ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసేందుకు మున్సిపల్ కార్యాలయంలో ఆయన పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో కలిసి అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలతో నస్పూర్ మున్సిపాలిటీలోని లోతట్టు ప్రాంతాలతో పాటు, ముఖ్యంగా మున్సిపల్ పరిధిలోని వినూత్న కాలనీ మొత్తం నీట మునిగి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారని, పడవలతో సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లోని ఇండ్లలో నివాసముంటున్న వారిని సురక్షిత ప్రాంతానికి తరలించాలన్నారు. కరెంట్ మీటర్లు, విద్యుత్ వైర్లు ఉంటే వెంటనే గ్రౌండ్‌ఫ్లోర్ లేదా మొదటి అంతస్తులోకి మార్చుకోవాలని సూచించారు. మున్సిపల్ సిబ్బంది 24గంటలు అందుబాటులో ఉంటారని, పోలీస్ శాఖ అందుబాటులో కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లైవ్ జాకెట్స్, పడవలు, ఇతర అత్యవసర పరికరాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. కంట్రోల్ రూంలో పిట్టల ప్రభాకర్, సెల్ నం. 9949219646, రమేశ్, సెల్: 9398493181, ప్రవీణ్(పోలీస్ శాఖ పీఆర్వో), సెల్: 8500258180లో సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్, సీసీసీ నస్పూర్ ఎస్ఐ రవికుమార్, ఎస్ఐ రాజేశ్, తదితరులు పాల్గొన్నారు.

మేరు సంఘం ఎన్నికల సన్నాహక సమావేశం

మంచిర్యాలటౌన్/మంచిర్యాల అర్బన్, జూలై 20: మంచిర్యాల జిల్లాలోని అన్ని మండల, పట్టణ కమిటీల ఎన్నికలతో పాటు జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు గురువారం మంచిర్యాలలో ఆ సంఘం నాయకులు ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. మంచిర్యాల జిల్లా మేరు సంఘం అడ్‌హక్ కమిటీ సభ్యులు గట్ల చందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా, మండలాల మాజీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో ఆగస్టులో మేరు సంఘం కార్యవర్గాలను నియమించుకోవాలని, అనంతరం జిల్లా కార్యవర్గాన్ని సైతం ఎన్నుకోవాల్సి ఉంటుందని సభ్యులు నిర్ణయించారు. ఈ సమావేశంలో మేరు సంఘం జిల్లా నాయకులు రామగిరి రాజాబాబు, మంతెన గట్టయ్య, మాడిశెట్టి సత్యనారాయణ, రాపర్తి కిశోర్, సోమ శ్రీనివాస్, మాడిశెట్టి అశోక్, మంతెన చంద్రకాంత్, మాడిశెట్టి మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

మంచిర్యాల ఏసీసీ, జూలై 20 : మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్త నిధి కేంద్రంలో రక్త నిల్వలు తక్కువగా ఉన్నాయని తెలుసుకొని జిల్లా కేంద్రంలోని సున్నంబట్టివాడకు చెందిన ఐదుగురు యువకులు రక్తదానం చేశారు. వూడెం సత్యనారాయణ(17వ సారి), బండపల్లి యాకానందం (15వ సారి), ఆకోజు ప్రశాంత్, దేవరకొండ శ్రావణ్, రామగిరి సాయికృష్ణలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు కంకణాల భాస్కర్, రక్తనిధి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ బదిలీలను ఆపాలని వినతి

మంచిర్యాల అర్బన్, జూలై 20 : జిల్లా విద్యాశాఖలో ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరిట అక్రమ బదిలీలను ఆపాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) నాయకులు గురువారం జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌కి వినతి పత్రం అందజేశారు. మొదట వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేసిన 136 ఉపాధ్యాయులు కాకుండా తరువాత ఒక్కొక్కరికీ డీఈవో కార్యాలయం నుంచి సర్దుబాటు ఆర్డర్లు వస్తున్నాయని, ఇలా కొందరికే ఆర్డర్లు ఇవ్వడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి జయకృష్ణ, కార్యదర్శి శంకర్, కుమార్, కొండయ్య, రాజేశం, సంతోష్, శ్రీమన్నారాయణ ఉన్నారు.

ఎడ తెరిపి లేన వాన

- నేలకొరిగిన చెట్లు
- గూడెం గుట్టపై కూలిన సైడ్ వాల్

లక్షెట్టిపేట : గాంధీ నగర్‌లో రోడ్డుపై కూలిన చెట్టు

లక్షెట్టిపేట, జూలై 20: రెండు రోజులుగా లక్షెట్టిపేట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తున్నది. గురువారం మండలంలో సుమారుగా 28.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఆర్ అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద భారీ వృక్షం నేల కొరగడంతో రాకపోకలకు గాంధీనగర్ వాసులు ఇబ్బంది పడ్డారు. సమాచారం అందుకున్న వార్డు కౌన్సిలర్ మెట్టు కల్యాణిరాజు మున్సిపల్ సిబ్బందితో వృక్షాన్ని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.

కూలిన గూడెం ఘాట్ రోడ్డు సైడ్‌వాల్

దండేపల్లి, జూలై 20 : మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు దండేపల్లి మండలంలోని గూడెం సత్యదేవుని ఘాట్‌రోడ్డు సైడ్‌వాల్ బుధవారం రాత్రి కూలిపోయింది. ఘాట్‌రోడ్డుపై ఒక వైపు సైడ్ వాల్ కూలిపోవడంతో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఘాట్‌రోడ్డు గుండా వచ్చే వాహనాలను నిలిపివేశారు. తాత్కాలిక మరమ్మతుల అనంతరం రాకపోకలు కొనసాగిస్తామన్నారు. భక్తులు మెట్ల దారిగుండా సత్యదేవున్ని దర్శించుకోవాలని సూచించారు.

దండేపల్లి : గూడెంలో కూలినఘాట్‌రోడ్డు సైడ్‌వాల్

నులిపురుగు మాత్రల పంపిణీ నిలిపివేత

మంచిర్యాల ఏసీసీ, జూలై 20 : మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా గురువారం 1 –19 ఏండ్ల సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఇవ్వాల్సిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమం నిలిపివేసినట్లు మంచిర్యాల జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి సుబ్బారాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం విద్యాసంస్థలకు రెండు రోజుల సెలవులు ప్రకటించడంతో ఈ కార్యక్రమం నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించే తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు తెలిపారు.

స్థలం కేటాయించాలని వినతి

లక్షెట్టిపేట, జూలై 20: పట్టణ మున్సిపాలిటీలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి స్థలం కేటాయించాలని కోరుతూ గురువారం బీజేపీ నాయకులు తహసీల్దార్ జ్యోత్స్నకు అదే విధంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్‌కు ఆయా కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతమున్న ప్రధాన చౌరస్తాల్లో ఒక చోట శివాజీ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల మధు, గుండ ప్రభాకర్, గడికొప్పుల సతీశ్, బానాల రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న పోలీసు అసోసియేషన్ సభ్యులు

దండేపల్లి, జూలై 20 : దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ(రాజంపేట)గ్రామానికి చెందిన కుమ్మరి మల్లేశ్ కరెంటు షాక్‌తో స్తంభంపైనే ఇటీవల మరణించాడు. పేద కుటుంబానికి చెందిన మల్లేశ్ 40 సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో విద్యుత్ సేవలందిస్తున్నాడు. అతని కుటుంబసభ్యులకు కొర్విచెల్మ గ్రామ పోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.16,520 నగదును అందజేసి ఔదార్యం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలి

మాట్లాడుతున్న ఎంపీపీ మాదాడి సరోజన

జన్నారం, జూలై 20 : ఉద్యానవన పంటలపై రైతును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీపై అవగాహన కల్పించాలని జన్నారం ఎంపీపీ మాదాడి సరోజన అన్నారు. గురువారం జన్నారం ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాల్‌లో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఉద్యానవన పంటలసాగుతో కలిగే లాభాలను రైతులకు వివరించాలన్నారు. 5 ఎకరాల్లోపు ఉన్న రైతులు రాయితీని పొందడానికి జూలై 31 తేదీలోపు దరఖాస్తు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుణారాణి, ఎంపీవో సింగిడి రమేశ్, ఏపీవో రమేశ్, విలాస్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

సీసీసీ నస్పూర్, జూలై 20: విద్యార్థులు పరిశుభ్రతను పాటిస్తే రోగాలు తమ దరిచేరవని మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ సూచించారు. జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ విద్యార్థులకు నులిపురుగుల నివారణపై అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణలో బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మడిగే మల్లయ్య, డాక్టర్ అనిత, డాక్టర్ సమత, సీహెచ్‌సీ, మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు

మంచిర్యాల ఎస్ఐ జగదీశ్

ఎస్ఐ జగదీశ్

గర్మిళ్ల, జూలై 20 : మంచిర్యాల పట్టణ నూతన ఎస్ఐగా కే జగదీశ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాళేశ్వరం జోన్ పరిధిలో ఇటీవల జరిగిన బదీలీల్లో భాగంగా ఆయనను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు అటాచ్ చేశారు. ఈ మేరకు ఆయన మంచిర్యాల పట్టణ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.